**పత్రికాప్రకటన** **కాకినాడ, సెప్టెంబర్ 24, 2019.**

పట్టు పరిశ్రమకు పూర్తి ప్రోత్సాహం.

రైతుల బకాయిల చెల్లింపులకు చర్యలు.

-- రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కురసాల కన్నబాబు.

రాష్ట్రంలో పట్టు పరిశ్రమకు పూర్తి సహకారం ఇచ్చి మేలైన పట్టు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. మంగళవారంనాడు గోల్లప్రోలు మండలం చేబ్రోలులో ఏర్పాటు చేసన పట్టు రీలర్లు మరియు పట్టు రైతులు సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి అనేక వనరులు ఉన్నాయని, ఇంత వరకు అనంతపురం, చిత్తూరు జిల్లాలకు పరిమితమైన పట్టు పరిశ్రమ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తుందన్నారు. ఈ పరిశ్రమలో కౌలు రైతులు కూడా ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ పరిశ్రమ ద్వారా రైతులకు నెలసరి ఆదాయం కూడా వస్తుందని భవిష్యత్తులో పట్టును చైనా లేదా బెంగుళూర్ ప్రాంతాల నుండి దిగుమతి చేసుకునే అవసరం ఉండదన్నారు. రాష్ట్రంలో మలబరి తోటల పెంపకాన్ని ఉపాధి హామీ పథకం ద్వారా ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. పట్టు పరిశ్రమ పట్టు తప్పిపోకూడదనే ఉద్దేశంతో పట్టు రైతులకు రావలసిన 1.23 కోట్లు రాయితీ బకాయిలను త్వరలో విడుదల చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చిస్తామని అన్నారు. చేబ్రోలులో 15 లక్షల రూపాయల వ్యయంతో పట్టు శిక్షణా కేంద్రాన్ని, 50 లక్షల రూపాయల వ్యయంతో షెడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో రైతు బరోసా పథకం క్రింద ప్రతి యేటా 12,500/- రూపాయలు 4 సంవత్సరాల పాటు రైతులకు అందజేస్తామని, అదే విధంగా రైతుల భీమా పథకం క్రింద మొత్తం ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు . రాష్ట్రంలో రైతులకు వడ్డీలేని రుణాల కోసం 2 వేల కోట్లు కేటాయించామని, ఇన్ పుట్ సబ్సిడీ బకాయిలను త్వరలో చేల్లిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెంట్రల్ సిల్క్ బోర్డ్, మెంబర్ సెక్రటరీ రజిత్ రంజన్ ఒకాండియార్ మాట్లాడుతు రాష్ట్రంలో నాణ్యత గల పట్టు ఉత్పత్తి జరుగుతుందని, ఈ పట్టును

రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదిస్తే విదేశాలకు ఎగుమతి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పట్టు మూలంగా పట్టు దిగిమతి తగ్గుతుందన్నారు. రాష్ట్రంలో పట్టు పరిశ్రమ ప్రోత్సాహంలో భాగంగా సెరీకల్చర్ అసిస్టెంట్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం హర్షదాయకమన్నారు. చేబ్రోలులో ఏర్పాటు చేసిన పట్టు అటోమెటిక్ సిల్క్ రీలింగ్ యూనిట్ ద్వారా 1000 మంది రైతులకు ప్రయోజనం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 2,300 ఎకరాల్లో మలబరి సాగు జరుగుతుందని, ఇటీవల చింతూరులో ఏర్పాటు చేసిన టసర్ సిల్క్ ద్వారా గిరిజన రైతులు ప్రయోజనం పొందుతున్నారని అన్నారు.

రాష్ట్ర సెరికల్చర్ మరియు హార్టీ కల్చర్ శాఖల కమీషనర్ చిరంజీవి చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టు ఉత్పత్తిలో దేశంలో 2వ స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో 400 మంది సెరి కల్చర్ అసిస్టెంట్ ల నియామకం జరుగుతుందని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెరీ కల్చర్ సెంట్రల్ బోర్డ డైరెక్టర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ దేశంలో 91 అటోమెటిక్ రీలింగ్ యూనిట్స్ పని చేస్తుండగా, వీటిలో 9 రాష్ట్రంలో వున్నాయన్నారు. చేబ్రోలులో ఏర్పాటు చేసిన అటోమెటిక్ రీలింగ్ కేంద్రాల ద్వారా రోజుకు 240 కేజీలు రా సిల్క్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పిఠాపురం శాసన సభ్యులు పెండెం దొరబాబు మాట్లాడుతూ గొల్లప్రోలు మండలంలో రైతులు పట్టు పరశ్రమ పట్ల అసక్తి కనపరుస్తున్నారని, ఈ ప్రాంతంలో పట్టు పరిశ్రమ పెంపకం ఆశాజనకంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పన రామ్మోహన్ రావు మాట్లాడుతూ గొల్లప్రోలు ప్రాంతంలో 1600 ఎకరాల్లో పట్టు సాగు చేయడం గొప్ప విషయమన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో ఉలవకాయల సత్తిరాజు, పి.నరేంద్ర పట్టు రైతులు తాము సాధిస్తున్న ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో సెరి కల్చర్ డిప్యూటీ డైరెక్టర్ పి.యం.యు. రామరాజుతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు .